# అవగాహనే అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట

### -ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్



సమావేశంలో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాల నివారణకు ఏం చేయాలనే అంశంపై అందరిలో అవగాహన అవసరమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఫైర్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా హైడ్రా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడారు. ఒక్క అగ్ని ప్రమాదం కూడా జరగకూడదు అనే లక్ష్యంతో అందరూ కలసి పని చేస్తే తప్పకుండా సాధ్యమవుతుందని అన్నారు. ఫైర్ సేఫ్టీ విధానాలను అందరూ అనుసరించేలా చర్యలు తీసుకోవాలని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తరచూ అగ్ని ప్రమాదాలు జరిగాయని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో .. ఈ సమస్యపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు ఎక్కడ ఎక్కువగా సంభవిస్తున్నాయి.. అందుకు గల కారణాలేంటి.. ఇలా సమగ్ర సమాచారంతో డేటా ఉంటే.. వాటిని నివారించడానికి మార్గాలు సులభతరం అవుతాయన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ షార్ట్ ఫిల్మ్‌లు రావాలని కమిషనర్ సూచించారు. అంతకు ముందు హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు పాపయ్య, హైడ్రా ఎస్పీ సుదర్శన్, హైడ్రా ఫైర్ విభాగం రీజనల్ ఆఫీసర్ జయప్రకాష్ అగ్ని ప్రమాదాల నివారణపై మాట్లాడారు. ఆసుపత్రులు, కార్యాలయాలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలలో ఫైర్ సేఫ్టీ విభాగాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విలువైన సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన పనిముట్లు వినియోగంపై అవగాహన ఉండాలన్నారు.

### ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ధర్మకర్తలు ఆలయాల అభివృద్ధికి పాటుపడితే భగవంతుడి దీవెనలు ఎల్లప్పుడు ఉంటాయని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాండు రంగ విఠలేశ్వర వెంకటాద్రి దేవాలయంలో ఆలయ చైర్మన్ అల్లాడి గౌరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన హోమం, అభిషేకం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి ధర్మకర్తలు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఆలయ పాలక మండలి గత నెల 7వ తేదీన ఎంపికైయ్యారు. ఈ కార్యక్ర మంలో చైర్మన్ అల్లాడి గౌరి శంకర్, ధర్మకర్తలు నంది కంటి రవి, కె. శ్రీనివాస్, కీర్తి వీరేశ్, పరమేశ్వరీ, ఎక్స్ అఫిసియో మెంబర్ రాజ్‌గోపాల్ చారి, ఈఓ సత్య నారాయణ నాయుడు సీనియర్ కాంగ్రెస్ నేతలు చిర్ర బోయిన వైష్ణవి యాదవ్, సి.సంతోష్ యాదవ్, నాగేశ్ యాదవ్, అర వింద్ యాదవ్, బాబురావ్ ముదిరాజ్, డి.బాబురావ్, సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నీటిని పొదుపుగా వాడుకోవాలి : జిఎం వినోద్

### -అక్రమ నల్లా కనెక్షన్లకు మోటర్లు బిగిస్తే చర్యలు తప్పవు

**కంటోన్మెంట్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** అక్రమంగా నల్లా కనెక్షన్లకు మోటర్లు బిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ కె.ఎస్.వినోద్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన మారేడ్‌పల్లి, తార్నాక, మెట్టుగూడ, అడ్డగుట్ట పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించి నీటి సరఫరా ఎలా జరుగుతుందని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంచినీరు సరఫర అవుతున్న సమయంలో సరిపడు నీటిని పట్టుకున్న తరువాత వృధాగా వదులుతున్నారని,రోడ్లను, ఇంటి ఆవరణాలను మంజీరా, క్రిష్ణ వాటర్‌తోనే కడుగుతున్నారని, అలాంటి చర్యలకు పాల్పడకూడదని తెలిపారు. మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే నీటి కనెక్షన్లు రద్దు చేయడంతో పాటు ఫెనాల్టీ వేస్తామన్నారు.

# నిమ్స్ ఎమర్జెన్సీ బిల్డింగ్‌లో అగ్నిప్రమాదం

### -ఐదవ అంతస్తు నుంచి దట్టమైన పొగలు
### -అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
### -రోగులు ఎలాంటి ఇబ్బంది లేదు: డైరెక్టర్ బీరప్ప

**హైదరాబాద్, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి అత్యవసర వైద్య విభాగంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఐదో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. కిటికీల నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో అక్కడున్నవారు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలు అదుపు చేశారు. ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈసందర్భంగా ఆస్పత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంపై డైరెక్టర్ డా. బీరప్ప స్పందించారు. " శనివారంసాయంత్రం 4.30 సమయంలో ఐదో అంతస్తు ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్తో చిన్నపాటి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ముందు జాగ్రత్త చర్యగా నాలుగో అంతస్తులో మేమే కావాలని విద్యుత్ సరఫరా నిలిపేశాం. ఈ ఫ్లోర్లోని రోగులను వేరే వార్డుకు షిఫ్ట్ చేశాం. అగ్ని ప్రమాదం జరిగిన చోట రోగులు ఎవరూ లేరు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపారు.

**నిమ్స్‌లో అగ్ని ప్రమాదంపై ఆరా తీసిన మంత్రి దామోదర**

హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) ఎమర్జెన్సీ బిల్డింగ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. అధికారులను అడిగిన ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. వేసవి కాలం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిమ్స్ ఎమర్జెన్సీ బిల్డింగ్‌లోని 5వ అంతస్తులో ఆడిటోరియం వద్ద (నాన్ పేషెంట్ ఏరియా) షార్ట్ సర్క్యూట్ జరిగినట్టు ఆసుపత్రి అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పొగలు వచ్చిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, మంటలు అంటుకోకుండా చర్యలు తీసుకున్నారని అధికారులు మంత్రికికి చెప్పారు. ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని ఆస్తి నష్టం కూడా జరగలేదన్నారు.ప్రమాదం గురించి మంత్రి దామోదర రాజనర్సింహ హాస్పిటల్ డైరెక్టర్ బీరప్పతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు. ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారంలో లైన్‌మెన్, ఆర్టిజన్లదే కీలకపాత్ర

### -అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలి
### -టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ


సమావేశంలో మాట్లాడుతున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

**హైదరాబాద్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్‌మెన్, ఆర్టిసన్ సిబ్బంది కీలక పాత్ర ఉంటుందని వీరు సంస్థ కు వెన్నెముక లాంటి వారని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. ఈమేరకు శనివారం సికింద్రాబాద్ హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ సిబ్బంది తో జరిగిన చివరి ఇంటరాక్షన్ సమావేశంలో పాల్గొన్న సీఎండీ వారితో కలిసి భోజనం చేసి అనంతరం సమావేశంలో మాట్లాడారు. ఈ సారి వేసవి కాలంలో అర్బన్ సర్కిల్స్ పరిధిలో ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ డిమాండ్ భారీగా పెరిగే సూచనలు ఉన్నాయన్నారు. గతేడాది మేలో 4352 మెగావాట్ల గరిష్ట డిమాండ్ రికార్డు అయ్యిందని, ఈ ఏడాది గరిష్ట డిమాండ్ 5000లకు మించే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో అదనంగా డిటిఆర్‌ల ఏర్పాటు, కెపాసిటీ పెంపు లాంటి పనులు చేపట్టామని డిమాండ్ ఎంతగా పెరిగినా తట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన భాధ్యత క్షేత్ర స్థాయి సిబ్బంది పై ఆధారపడి ఉన్నదన్నారు. వర్షాలు, భారీ గాలులు వంటి అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు గతంలో చాలా సమయం పట్టేదని, కానీ ఇప్పుడు చాలా తక్కువ సమయంలో వాటిని పునరుద్ధరించగలుగుతున్నామన్నారు. అత్యవసర సమయాల్లో క్షేత్ర స్థాయి సిబ్బంది ఫీల్డ్‌లో అందుబాటులో ఉండాలని సూచించారు. సరఫరాలో ఇబ్బంది తలెత్తితే ముందుగా గుర్తొచ్చేది లైన్ మెన్/ ఆర్టిసన్‌లేనని వినియోగదారులతో మాట్లాడేటప్పుడు సిబ్బంది మంచిగా మాట్లాడాలని దేని వలన సరఫరాలో అంతరాయం ఏర్పడిందో వివరంగా చెప్పాలన్నారు. డివిజనల్ అధికారులు తమ పరిధిలోని రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాల ప్రతినిధులతో, ఇతర ప్రజా ప్రతినిధులతో తరచుగా సంప్రదించాలని, అలా చేస్తేనే అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు పూర్తి సహకారం అందిస్తారన్నారు.

సీనియర్ అధికారులు తమ కింది స్థాయి సిబ్బందితో మంచిగా వ్యవహరించాలని, సిబ్బందిపై అనవసర వేధింపులకు పాల్పడితే సహించేది లేదన్నారు ఈ సమావేశంలో సంస్థ ఇంచార్జి డైరెక్టర్లు డా నరసింహులు, నంద కుమార్, సాయి బాబా, చీఫ్ ఇంజనీర్, చక్రపాణి, సూపరింటెండింగ్ ఇంజినీర్లు,గోపయ్య,వెంకన్న, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, ఆర్టిజన్ కార్మికులు దాదాపు 1400 మంది పాల్గొన్నారు.

# కోకాపేట్‌లోని ఇంటిపై రాష్ట్ర మంత్రి వద్ద రూ.55లక్షలు అప్పు చేశాం

### - వడ్డీ, అసలు గాని ఇవ్వనందుకు వారు మా ఇంటిని ఆక్కుపై చేస్తారంట
### - మా అత్త,మామ,రాజ్‌లు ఇచ్చిన చెక్‌లు బౌన్స్ అయ్యాయి
### - రాజ్, శేఖర్‌బాషాల నుంచి నాకు ప్రాణహాని ఉంది : లావణ్య


నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వెళ్తున్న లావణ్య దృశ్యం

**నార్సింగి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** కోకాపేట్‌లోని ఇంటిపై ప్రస్తుత తెలంగాణ మంత్రి వద్ద 2021.లో రూ.55.లక్షలు అప్పుగా తీసుకున్నామని లావణ్య మీడియాకు వివరించారు. ఈ అప్పు తీసుకున్న సమయంలో రాజ్ తరుణ్, మా అత్త,మామలకు సంబంధించిన చెక్‌లు ఇవ్వడం జరిగిందని, అవి బౌన్స్ అవ్వడం, ఇటీవల ఈ ఇంటిపై గొడవ జరుగడంతో అప్పు ఇచ్చిన వారు వడ్డీ, అసలు డబ్బులు ఇవ్వడం లేదు, రాజ్ తరుణ్‌కు ఫోన్ చేస్తున్నా స్పందించడం లేదు... కనుక ఇళ్లు మాకు హ్యాండోవర్ చేయాలని, మేము ఆక్యుపాయ్ చేసుకుంటామని నాకు తెలిపారని వివరించింది. వారం రోజులు సమయం అడిగానని, సామాగ్రిని సర్దడం కూడా ప్రారంభించానని వివరించింది. ఇళ్లు నా హ్యాండవర్‌లో ఉన్నప్పుడే ఆక్యుపాయ్ చేసుకుంటామని అప్పిచ్చిన వాళ్లు తెలిపారని లావణ్య పేర్కొంది. అప్పు తీసుకున్నప్పుడు ప్రామిసరీ నోట్లపై రాజ్ సంతకాలు చేశారని, అవన్నీ అధారాలు ఉన్నాయన్నారు. పది సంవత్సరాల క్రితం రూ.కోటి చెల్లించి తీసుకున్న ఇంటికి వడ్డీ ఎంత అవుతుంది? ఇన్నాల్లు నన్ను శారీరకంగా, ఆర్థికంగా వాడుకున్నారని, నా వాట ఏమిటో కోర్టు తేల్చే వరకు ఈ ఇళ్లను రాజ్‌కు దక్కనివ్వనని లావణ్య స్పష్టం చేసింది. రాజ్ తరుణ్ ఇక్కడికి రాకుండా ప్రాపర్టీ కోసం దాగుడు మూతలు ఆడుతున్నాడని, ముఖం చాటేశాడని పేర్కొంది. రాజ్ తరుణ్, శేఖర్‌బాషాలు నన్ను క్షణక్షణం మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, నా పరువు తీయాలని, నన్ను చంపాలని చూస్తున్నారని ఆరోపించింది. వారి నుంచి నాకు ప్రాణహాని ఉందని, నాకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరానని తెలిపింది. ఇన్నాళ్లు నా పిల్లల వలే పెంచుకున్న పెట్స్‌ను నా వెంటే తీసుకెళ్తున్నానని పేర్కొంది. 376కేసును తీసుకు వచ్చి 164.స్టేట్‌మెంట్ ఇస్తున్నారని, దీనిపై శేఖర్‌బాషాపై చర్యలు తీసుకోవాలని కోర్టును ఆశ్రయిస్తానని లావణ్య వివరించింది. ఎన్ని గొడవలు జరిగినా మా అత్తామామలను గౌరవంగానే చూసుకుంటున్నానని, వారిద్దరే వచ్చి ఉంటే ఆప్యాయంగా ఇంట్లోకి తీసుకెళ్లేదానినని, వెంట రౌడీలను తీసుకు వచ్చి ఇంట్లోని సామాగ్రిని, సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, నాపై దాడి చేయడంతో భయపడి వారికి కొంత సమయం ఇంట్లోకి రాకుండా అడ్డుకున్నానని తెలిపిం ది. చీకటి పడడంతో మళ్లీ అత్తా,మామలను ఇం ట్లోకి తీసుకెళ్లానని తెలిపింది. ఇప్పుడు కూడా మా అత్తతో నాకు మంచి బంధం ఉందని వివరించింది.

## ఎఐజీ ఆసుపత్రి మాజీ మహిళా ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



**హైదరాబాద్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఏఐజీ ఆసుపత్రి మాజీ మహిళా ఉద్యోగి ఆత్మ హత్యాయత్నం చేసింది. బంజారాహిల్స్‌లోని నిర్మాణంలో ఉన్న ఏఐజీ ఆసుపత్రి పైకి ఎక్కిన ఓ యువతి, భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు యత్నించింది. యాజమాన్యం తనకు భరోసా కల్పిస్తేనే కిందకు దిగుతానని బెదిరింపులకు దిగుతోంది. ప్రస్తుతం ఆ మహిళను కిందకు దింపేదుకు పోలీసులు యత్నిస్తున్నారు. ఆ మహిళను ఆసుపత్రి మా జీ ఉద్యోగి శివలీలగా గుర్తించారు. ఇటీవల ఆమెను ఉద్యోగం నుంచి ఆసుపత్రి యాజమాన్యం తొలగించింది. తన ఉద్యోగం తనకు ఇవ్వాలంటూ శివలీల డిమాండ్ చేస్తోంది.

## ఇడి కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నిరసన



**సైఫాబాద్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీల్యాండరింగ్‌కు ఎఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఈడి అధికారులు చార్జ్‌షీట్‌లో చేర్చినందుకు నిరసగా తెలంగాణ యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు శనివారం బషీర్‌బాగ్‌లోని ఈడి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉదయం ఒక్కొక్కరుగా వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈడి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన ప్రదర్శన చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి, బిజెపికి వ్యతిరే కంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయాన్ని ముట్టడించి, లోపలికి చొచ్చుకుని వెళ్ళడానికి ప్రయత్నిం చారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులకు వ్యతిరేకంగా కార్యకర్తలు, నాయకులు పోలీసులుడౌన్, డౌన్, పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. తీవ్ర ఉద్రి కత్త పరిస్థితి ఏర్పడిండి. పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనలేక కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెడు తున్నదని ఆరోపించారు. తక్షణమే ఈడి కేసులను ఉపసంహారిం చుకోవాలని డిమాండ్ చేశారు. ఈడి కేసులకు వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు తెలియజేస్తున్నారని వారు తెలిపారు.

### కంటోన్మెంట్ బోర్డు సివిల్ ఏరియాలను జిహెచ్‌ఎంసిలో విలీనం చేయాలి : వికాస్ మంచ్

**కంటోన్మెంట్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ఏరియాలను జిహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని కంటో న్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిం దర్, అధ్యక్షులు అడ్వకేట్ గడ్డం ఏబేలు ఆధ్వర్యంలో శనివారం రక్షణ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ రాధా మోహన్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వా రు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో 4.5 లక్షల మంది నివా సం ఉంటున్నారని, ఆయా ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ మౌళిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదే విధంగా కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలకు ప్రత్యేక బడ్జెట్, సేవలు లేక పోవడం వల్ల సమస్యలు జఠిలంగా ఉన్నాయన్నారు. న్యూ ఢిల్లీ లో 31 మంది పార్లమెంట్ స భ్యులతో జరిగే రక్షణ శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశంలో అంశాన్ని చర్చించి చేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV AMM RANGAREDDY DIST: AT: HAYATHNAGAR
O.S.NO. 256 OF 2025
Between:
Maheepathi RAMCHANDRAIAH .... Plaintiff
And
1. The Tahsildar Abdullapurmet Mandal & another .... Defendants No.1
To
2. All Concerned ...Defendants No. 2
NOTICE
Please take notice that the Plaintiffs herein filed the above suit against the Defendants for declaration of title and to declare the plaintiffs are the legal heirs of Late Smt. Yacham Janabai W/o Late Y Dakaiah Who is the absolute owner and possessor of the below mentioned property. The above case is posted to 09-05-2025 for any objection.
Therefore the general public are hereby informed that of anybody having objection, you may appear before the Hon'ble junior Civil Judge Cum XIVth AMM, R.R. District, at Hayathnager, 09-05-2025 at 10.30 A.M either in person or through an advocate, otherwise, the matter will be decided in your absence as exparte.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of land bearing plot No. 38/ South Part, admeasuring 201.6/9 Square yards od 168.6 Square meter in Survey No. 201 in Bhavani Nagar situated at Pedda Amberpet Village and Grampanchayat, Abdullapurmet Mandal, (earlier Hayathnagar Revenue Mandal), Rangareddy District bounded by North: Part of Plot No.38, South: 60' Wide road, East: Plot No. 26, West: 33' wide road.
JUPALLI KRISHNA
Advocate
H.No. 8-2-80/86, Plot No. 86/A
Mallikarjuna Nagar Colony, Road No.2, Checkpost, L.B.Nagar, Hyderabad – 74.
Cell : 9346985024

### ప్రపంచ వ్యాప్తంగా కాలేయ వ్యాధులు అధికం

**అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 19ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా కాలేయ సంబంధిత వ్యాధులు అధికం అవుతుండటం పట్ల ఆందోళన కలిగించే అంశమని ప్రజల్లో సరైన అవగాహనలేక పోవడమే అందుకు కారణమని ఉస్మానియా ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం అధిపతి ప్రొసెసర్ డాక్టర్ సిహెచ్. మధుసూదన్ అన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిం డెంటెంట్ డాక్టర్ రాకేష్ సహాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ రమేష్,సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగం అధిపతి డాక్టర్ సిహెచ్.మధుసూధన్‌తోకలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న ఆహార అలవాట్ల కారణంగా కాలేయ వ్యాధులు అధికమవుతు న్నాయని అన్నారు. ఆహార అలవాట్ల మార్పులు చేసు కుని,ఆకుకూరలు,పండ్లు అధికంగాతీసుకోవాలన్నారు. ప్రతి నిత్యం వ్యాయం చేయడంతోపాటు, ఆల్కహాల్, మాసం,జంకు ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈకా ర్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,ఆర్ఎంఓలు,నర్సులు పాల్గొన్నారు.

### ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉంటా : ఆనంద్ గౌడ్

**అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 19ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను ఎల్లప్పుడు ముందు ఉంటానని గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు మున కుంట్ల ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయనజాం బాగ్ డివిజన్ పరిధిలోని కట్టెలమండి,బిజెపి రాష్ట్ర కార్యాల యం లైన్,మజీద్ గల్లీ,కోజాస్ కాలని తదితర బస్తీలలో పొంగిపోర్లుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం జలమండలి అధికారులను సమాచారం అందించిఎయిర్ టెక్స్ మిషన్ అక్కడికి రప్పించి పొంగిపోర్లుతున్న డ్రైనేజీ ప నులను చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా మురుగునీరు ఏరులై పారుతుందన్నారు. మురుగు నీటి ద్వారా వ్యాపిస్తున్న దుర్వాసన పీల్చలేక ఇబ్బందుల పాలవుతున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో ఎన్ని ఫిర్యాదు చేసిన పట్టించుకోవక పోవడంతో స్దానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడం తో వెంటనే జలమండలి అధికా రులకు సమాచారం అందించిసమస్యను పరిష్కరించే విధంగా చర్యలను చేపట్టినట్లు చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తాను ప్రజా జీవితంలో 30 ఏళ్ల నుండి ప్రజల మధ్య లో ఉంటున్నట్లు తెలిపారు.

## ఫ్యాన్సీ నెంబర్ల వేలంలో పోటీ పడ్డ వాహనదారులు

### - రూ.3.కోట్ల71లక్షలు ఆర్జించిన ఖైరతాబాద్ ఆర్టీఏ అధికారులు

**హైదరాబాద్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాట కోసం వాహనదారులు ఎగబడ్డారు. పెద్ద సంఖ్యలో ఈ వేలం పాటలో పాల్గొని తమకు ఇష్టమైన నెంబర్లను దక్కించుకున్నారు. ఫ్యాన్సీ నెంబర్ల వేలం పాట వలన శనివారం ఒక్క రోజే ఖైరతాబాద్ రవాణా శాఖ అధికారులు రూ.3.కోట్ల 71.లక్షల 645ను ఆర్జించారు. టిజి09 ఎఫ్0001 నెంబర్‌ను నందమూరి బాలకృష్ణ రూ.7,75,000లకు, టిజి 09ఎఫ్ 0009నెంబర్‌ను కమలాలయ ప్రైవేటు లిమిటెడ్ రూ.6,70,000లకు, టిజి 09 ఎఫ్ 9999 నెంబర్‌ను ఎకో డిజైనింగ్ స్టుడియో రూ.99,999కు, టిజి09 ఎఫ్0005 నెంబర్‌ను 1,49,999కు జెట్టి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్, టిజి 09 ఎఫ్ 0007నెంబర్‌ను శ్రీనివాస్ నాయుడు 1,37,779కు, టిజి 09ఎఫ్ 0019 నెంబర్‌ను బలగప్ప శివ లింగప్ప రూ.60.వేలకు, టిజి 09 ఎఫ్ 0099 నెంబర్‌ను రూ.4,75,999కు కన్‌క్యాప్ ఎలక్ట్రికల్ ప్రైవేటు లిమిటెడ్‌లు దక్కించుకున్నట్లు జెటిసి రమేష్ వివరించారు.

# మజ్లీస్‌కు కాంగ్రెస్,బిఆర్ఎస్ మద్దతు : ఎమ్మెల్యే రాజాసింగ్

**గోషామహల్,ఏప్రిల్ 19ప్రభాతవార్త:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీలు మజ్లీస్ గెలిపించేందుకుగాను లోపాయి కారి ఒప్పందం చేసుకున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిజెపిశాసనసభ్యులు టి.రాజాసింగ్ ఆరోపించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అద్యక్షులుకెటిఆర్‌పై సంచలన ప్రకటన చేశారు. ఎంఐఎంను గెలిపించేందుకు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఓటింగ్‌కు బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని సంచలన ఆరోపణ చేశారు .భాగ్యనగరంలో బిఆర్ఎస్ పార్టీని పాతరేస్తామన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లీస్‌ను గెలిపిస్తే మీ రాజకీయ భవిష్యత్తుఖతమైనట్లునని హెచ్చరించారు.

-ఒవైసీకి రాజాసింగ్ సవాలు:మజ్లీస్ అధినేత పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీకి గోషామహల్ నియోజకవర్గంబిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ సవా లు విసిరారు. దుమ్ముంటే వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకంగా పెట్టిన బహిరంగ సభలో నిజం చేప్పే ప్రయత్నం చేయాలన్నారు. వక్స్ బోర్డు భూములను అమ్ముకుంది. కబ్జాచేసింది. ఒవైసి బ్రదర్స్ అని ఆరోపణలు చేశారు. భూములను లీజుకు వచ్చింది కూడా ఒవైసీ బ్రదర్సే అని విమర్శించారు. అప్పుడు దేవుడి భూములు అని గుర్తుకు రాలేదా అని మండి పడ్డారు. కేంద్రం ఆ భూములను కాపాడేందుకే మంచి చట్టాన్నితీసుకు వచ్చింది అని చెప్పారు. వక్ఫ్ బోర్డుకు 9లక్షల 50వేల భూములు ఉన్నాయని వాటిపై వచ్చే ఆదాయం ఏమవుతుందన్నారు. భూముల్లో వ్యవసాయ భూములతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్న భూములు సైతంఉన్నాయని తెలిపారు. ఆ భూములను ఎవరికి అమ్ముకునేందుకు వీలు లేకుండా, తక్కువ ధరకు లీజుకు ఇవ్వకుండాఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చారన్నారు. కాని ఈ నిజాన్ని చెప్పే దమ్ము ఒవైసీకిలేదన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లుపైవ్యతిరేకంగా మాట్లాడటమే ఒవైసీ ఆలోచన అని చెప్పారు. ముస్లీం సమాజం మేలు కోవాలని ఒవైసీని నమ్మవద్దన్నారు. లేదంటే మీరే నష్టపోతారని వ్యాఖ్యనించారు. ఒవైసీ వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా దారుసలేంలోబహిరంగ సభపెట్టి జనాలను రెచ్చగొట్టాలని ప్రయత్నించారని విమర్శించారు. రోడ్లపై ఎన్ని నిరసనలు చేసినాఒకసారి అమలు చేసిన చట్టం మారదని స్పష్టం చేశారు. కేంద్రం ఎవరికి భయపడదన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లులో చేయాల్సిన మార్పుల గుర్తించి ఒవైసీ చర్చించాలని కాని అలా చేయకుండా అయన ఫేమస్ అవ్వడానికే బిల్లును చింపేశారన్నారు. ముస్లీంసోదరులు ఇది గమనించాలని ఎమ్మెల్యే టి.రాజాసింగ్ కోరారు.

# ఓ.యులో కాంట్రాక్ట్ అద్యాపకుల ఆందోళన



ఓ.యూ పరిపాలనా భవనం ఎదుట నిరవదిక సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

**తార్నాక, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. వర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరవధిక సమ్మెకు దిగారు. సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్‌ను రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి వర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, మూడు శాతం వార్షిక పెరుగుదలతో బేసిక్ + డీఏ+హెచ్ఆర్ఏ వేతనం ఇవ్వాలని కోరారు. గత 15 నెలల నుంచి వివిధ సందర్భాలలో ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం, చర్చించడం జరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తీసుకొచ్చిన జీ.ఓ.నెం.21తో తమ ఉద్యోగాలకు అభద్రత ఏర్పడిందని వాపోయారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. తక్షణమే ఆ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు తమకు అనుకూలంగా గట్టిగా వాదించి, ఇప్పుడు మౌనంగా ఉండడం బాధాకరమని అన్నారు. స్వార్థ ప్రయోజనాలతో కొంతమంది అధికారులు తమకు నష్టం చేయాలనే దురుద్దేశంతో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ, అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, తమ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించేందుకు సరియైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే యూనివర్సిటీలలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశురామ్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేష్, డాక్టర్ పాందయ్య, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ సిహెచ్ వెంకటేష్, డాక్టర్ రాజు, డాక్టర్ సత్యం, డాక్టర్ నీరజ పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రిని ప్రారంభించాలి




**వికారాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** వికారాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని త్వరగా ప్రారంభించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. వైద్య చికిత్సలకు అవసరమయ్యే ఆక్సిజన్ మిగతా అన్ని వస్తువులు సిద్ధంగా ఉన్నాయని,ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించకపోవడంతో వైద్య సిబ్బంది డాక్టర్స్ రోజు ఇక్కడికి వచ్చి రోజు కాలయాపన చేసి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ శాసనసభ్యులు, సభాపతి గడ్డం ప్రసాద్, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వెంటనే ఆసుపత్రిని ప్రారంభించవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శివరాజు, మోహన్ రెడ్డి, సుధాకర్ ఆచారి, రాఘవేందర్, అడ్వకేట్ శ్రీనివాస్, రాములు, అనంతయ్య, గోపాల్, రాములుపాల్గొన్నారు.

### అంగాన్‌వాడీలో పండ్లు కూరగాయాల దినోత్సవం

**కోట్‌పల్లి,ఏప్రిల్ 19, ప్రభాతవార్త;** బంట్వారం మండల పరిధిలోని రోంపల్లి గ్రామంలో శనివారంనాడు ఐసిడిఎస్ సూపర్‌వైజార్ ధనలక్ష్మి, అధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు,బాలెంతలకు అవగాహన కోసం పండ్లు కూరగాయాలు పోషణ పక్షంకార్యక్రమాన్నినిర్వహించారు.మనకు అందుబాటులో ఉండే పండ్లు కూరగాయాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మను ఇవ్వొచ్చని అన్నారు.అంతకుముందు చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన చేయించారు. అంగాన్‌వాడీ టీచర్లు మొగులమ్మ, ప్రవళిక, జ్యోతి,ఆశావర్కుర్లు ప్రమీల,గర్భిణీలు,బాలెంతలు, పాల్గొన్నారు.

### జీత భత్యాలకోసం రూ.40 వేల చెక్కు అందజేత

**.నందిగామ ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శివరామాంజనేయ స్వామి దేవాలయంలో నిత్యం సేవలందిస్తున్న ఆలయ సిబ్బంది జీతభత్యాల కోసం శనివారం నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిల్లెల్ల బాల్ రెడ్డికవిత దంపతులు రూ.40 వేల చెక్కు అందజేశారు. ౦. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, వంకాయలరామన్న, కొమ్ము కృష్ణ, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, మాజీ సింగల్ విండోచైర్మన్ జిల్లెల్ల రామ్ రెడ్డి, సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కేశమోని శ్రీనివాస్, ఏవెంకటయ్య,లింగం, కొమ్ము వెంకటయ్య, బలిజ లింగం,ఎ శ్రీకాంత్‌గౌడ్,వడ్లరమేష్,ఉమ్మెంతలఅంతయ్య ఉన్నారు.

### రక్తదానం ప్రాణదానంతో సమానం

**షాబాద్, ఏప్రిల్19,ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణదానంతో సమానమని యువతి యువకులు మానవతా దృక్పథంతో రక్తదానం చేయాలని రోటరీ క్లబ్ ఆఫ్ చందానగర్, రామచంద్రపురం అద్యక్షుడు సుభాష్ కర్కేర అన్నారు. మండలంలోని చందనవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి ఆద్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తులుకోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం విషయంలో ఎలాంటి అపోహలు అనుమానాలు పెట్టుకోవద్దని, ప్రతి మూడు నెలలకు రక్తదానం చేస్తే కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన 46మందిని ప్రత్యేకంగా అభినందించి రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు హర్షసాయి, లక్ష్మి ౹ ౹ మ నారాయణ, మోహన్, రంజిత్ రెడ్డి, రక్తదాన దాతలు మహేందర్ రెడ్డి, తొంట శ్రీకాంత్, శ్రీహరి, జాని, బోడ శ్రీకాంత్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

### పథకాలు కేంద్రావి ,గొప్పలు రాష్ట్రానివి

**జిల్లేడుచౌదరిగూడ,ఏప్రిల్19,** ప్రభాతవార్త:గ్రామంలో ప్రజలకు అందుతున్న పథకాలుకేంద్ర ప్రభుత్వాని వని రాష్ట్ర ప్రభుత్వం తామే ప్రజలకు పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్‌రావులు అన్నారు. శనివారం గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా జిల్లేడు చౌదర్ గూడా మండలంలోని వీరన్నపేట గ్రామంలో వారు పర్యటించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల వారు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏదిరా రాజు, సుధాకర్ అప్ప గంగన్న గౌడ్, బాల్‌రెడ్డి, శివకుమార్, రమేష్, బాలరాజ్, మల్లేష్, రవీందర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీను, శివ, వినోద్, రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

### అంబేద్కర్‌ను అవమానించిన అఘోరిని అరెస్టు చేయాలి

**ఆమనగల్లు, ఏప్రిల్19, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అఘోరి అల్లూరి శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ డిమాండ్ చేశారు. వ్యాఖ్యలను ఖండిస్తూ భారత ప్రజల మనోభావాలు దెబ్బతిసేలా మాట్లాడిన అఘోరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులతో కలిసి శనివారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో మీసాల రమేశ్, దన్నారం బాలు, కొప్పు శ్రీశైలం, జంతుక అల్లాజీ, కంబాలపల్లి అల్లాజీ, ఈర్లపల్లి జంగయ్య, కొప్పు విజయ్, కొప్పు గిరి, కొప్పు కుమార్, అయోధ్య, కొప్పు నర్సింహ్మా, దర్పుల మహేశ్, తరుణ్, భరత్, ప్రశాంత్, బాల్‌రాజ్, శ్రీకాంత్, జనార్దన్, రాములు , కొర్రె సుదర్శన్, మహేశ్ ౦ ఉన్నారు.

### పభుత్వ పనుల్లో నిర్లక్ష్యం తగదు..

**దుద్యాల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనం కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డిలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప నులని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయవద్దని, నాణ్యతలో ఏమాత్రం వెనక్కి తగ్గవద్దని కాంట్రాక్టర్ కు సూచించారు. ప ఎల ౦ నిత్యం పరిశీలించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**-బీటీ రోడ్డు మంజూరు చేయండి..**

హస్నాబాద్ నుండి ఆలేడు గ్రామం వరకు లంగర్ కుంట మీదుగా వెళ్లే రోడ్డు దయనీయంగా ఉందని బిటి రోడ్డు మంజూరు చేయాలని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి ల ౦ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భీములు కోరారు. స్పందించిన అధికారులు వెంటనే రోడ్డు ను పరిశీలించారు. త్వరలోనే బీటీ రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### తలనొప్పిగా మారిన చిలుకవాగు .!



**తాండూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తాండూరు మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న చిలుకవాగు వ్యవహారం తలనొప్పిగా మారింది. గత కొన్నేళ్లుగా చిలుకవాగు ఆక్రమణ కారణంగా భారి వరదలకు అనేక కాలనీలు ముంపునకు గురవుతున్న విషయం తెలిసిందే. ప్రతి ఎన్నికల్లో నేతలు హామీ ఇవ్వడం తరువాత విస్మరించడం పరిపాటిగా మారింది. అయితే ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి చిలుకవాగు ఆక్రమణలు తొలగించి ముంపు ప్రాంతాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వాగు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అయితే, గతంలో ఉన్న సర్వే మ్యాప్ ప్రకారం పనులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనల ప్రకారం నిర్మాణం చేపడితే తమకు న్యాయం జరుగుతుందని అంటున్నారు. కొంతమంది రియల్టర్ల ఒత్తిడి వల్ల సుమారు 100మంది ప్లాట్ల వినియోగదారులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేస్తే తీరా ఇలా నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. నిబంధనల ప్రకారం లోతు వెడల్పు కాల్వ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు. చిలుకవాగు పరిసరాలలో ప్లాట్లు కొన్న బాధితులు శనివారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కలిసి తమ గోడును వినిపించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. నిజాయితీగా వ్యవహరించిన ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి, ఆయన సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి తమకు న్యాయం చేస్తారని బాధితులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రమాదకరంగా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు తొలగించాలి

**వికారాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** రోడ్లకు ఇరువైపుల ప్రమాదభరితంగా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాలు కారణంగా వికారాబాద్-సదాశివపేట రోడ్‌లో కొత్తగడి పరిధిలో రోడ్ల పక్కల ఉన్న భారీ చెట్లు విరిగి పడటంతో పలు గ్రామాల ప్రజలు ప్రమాదాల భారిన పడ్డారని, రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు.

గాలి వానకు నెలకొరిగిన చెట్లను తొలగించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదకరమైన ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వికారాబాద్ ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న కరెంట్ స్తంభాల ౦, చెట్ల ౦ తొలగించి ముందస్తుగా ప్రజల ప్రాణాలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వికారాబాద్-హైదరాబాద్ రోడ్ మార్గంలో వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సిములు ఆ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తుండగా, గాలి వానకు చెట్టు విరిగి కారు మీద పడటంతో మృతి చెందాడని, అదేవిధంగా శుక్రవారం కురిసిన గాలి వానకు బంగారు మైసమ్మ దేవాలయం సమీపంలోని పెద్ద కాన దగ్గర కొత్తగాడి గ్రామానికి



కలెక్టర్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకుల్

చెందిన శేఖర్ రెడ్డి, వాజిద్ లు ట్రాక్టర్ పైన వెళ్తుండగా చెట్టు విరిగి పడటం వలన తీవ్రగాయాలై వికారాబాద్ లోని మేడిక్యూర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు.చికిత్స పొందుతున్నవారికి ప్రభుత్వం ఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, దేవదాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దైవాలగూడ అభివృద్ధికి కృషి చేస్తా : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీం భరత్



**షాబాద్, ఏప్రిల్19, ప్రభాతవార్త:** దైవాలగూడ అభివృద్ధికి కృషి చేస్తామని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ పామెన భీంభరత్ అన్నారు. శనివారం దైవాలగూడ గ్రామస్తులు పామెన భీంభరత్ను నివాసంలో కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయలని వేడుకున్నారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలో మౌలిక వసతులు కల్పించేదుకు ప్రభుత్వం తగిన చర్యలు అనుకుంటుందన్నారు. దైవాలగూడలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు దశల వారీగా నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. శ్రీ మాల్లో అత్యవన సమస్యలు ఉంటే వెంటనే గ్రామ కార్యదర్శి, మందాం ప్రత్యేక అధికారులను కలిసి వీర్యాదు. చేయాలని వివరించారు. అనంతరం ఆల్అండ్ బి అధికారులకు ఫోన్లో మాట్లాడి మాడల్ పాఠశాల నుండి దేవాలగూడ వరకు బిటి రోడ్డు మంజూరుకు ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు వివరించారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజా సేవకు అంకితమొవుతుందన్నారు. యువత పార్టీ బలోపేతానికి స్వచ్ఛతంగా వని చేసిన్నవుడే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దైవాలగూడ గ్రామస్తులు, కడమంచి జంగయ్య, పార్వతి బాస్కర్, విజయ్, యాదయ్య, నర్సింలు, బాలయ్య, మురళి, శ్రీనివాన్, శివయ్య, అమిరిగూడేం రామవేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ ప్రారంభం

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**శంషాబాద్, ఏప్రిల్ 19. ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్నవిధానాలవద్ద భారతరాజ్యాంగంచిక్కుల్లోపడిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం శంషాబాద్ మండలంలోని కవ్వగుడాగ్రామంలో జైభీమ్. జైబాపు.జైసమిధన్ కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డంశేఖర్ యాదవ్. కవ్వగూడా మాజీసర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి జైభీమ్‌జైబాపు జై సమ్మిదాన్ ఉద్యమంపై ప్రచారం నిర్వహించారు.కవ్వగూడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

.దేశంలోబిజెపి ప్రభుత్వం ఏవిధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించ పరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌బుర్ర జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ కోరారు.

ఌవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోఅనేక కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. స్వర్ణ బియ్యం పథకం పై గ్రామాలలో ప్రతి వ్యక్తికితెలిసే విధంగాపచారం నిర్వహించాలని జ్ఞానేశ్వర్ సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డంశేఖర్




జైభీమ్, జైబాపు,జైసంవిధాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,నాయకులు

యాదవ్,మాజీజెడ్పిటి సినీరటి తన్వీరాజు.సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి. నీరటిరాజు ముదిరాజ్. దూడల వెంకటేష్ గౌడ్. సంజయ్ యాదవ్. జెల్లపల్లినరేందర్,గుంటినవీన్‌కుమార్,కవ్వగూడమాజీ సర్పంచ్‌రమేష్ యాదవ్ సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్‌దండు ఇస్తారి.తుంటఅశోక్.గణేష్‌నాయక్. నసీరుద్దీన్‌లు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే రూ.7 కోట్ల హెచ్‌ఎండి ఎ నిధులు వాపస్

**త్రాగునీటి విషయంలో అలసత్వం వహించకూడదు**
**ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి**




**కొత్తూర్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :**గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వివిధ పనుల రూపంలో పూర్తి చేయుటలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అధికారుల నిర్లక్ష్యం దోరణిపై మండిపడ్డారు.శనివారంకొత్తూర్ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025=2026 ఆర్థిక సంవత్సరమునకు ప్రత్యేక బడ్జెట్ సమావేశం, సాధారణ సమావేశంకుహాజరైనఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో హెచ్ఎండీఏ నిధుల నుండి రూ.10కోట్ల నిధులు మంజూరు కాగా అందులో కేవలం మూడు కోట్ల నిధులకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేసి 7కోట్లకు సంబంధించిన పనులను పూర్తి చేయటంలో అధికారులుగా పూర్తిగా నిర్లక్ష్యం వహించి 7కోట్ల నిధులు వాపస్ పోవడానికి కారణమయ్యారు.

ఏడు కోట్ల హెచ్ఎండిఏ నిధులను తిరిగి ఏ విధంగా తీసుకురావల్లో వాటిని తిరిగి తీసుకొచ్చి గతంలో ఏ పనుల కోసమైతే తీర్మాణాలు చేశారు. అదే పనులకు నిధులను కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లకు ప్రోటోకాల్ సమస్య ఉందని మున్సిపాలిటీలో ఏ వార్డులో ఏం పని జరిగిన ప్రతి కౌన్సిలర్లకు సమాచారాన్ని తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. వచ్చే మూడు మాసాలు మున్సిపాలిటీలో ఎటువంటి నీటి సమస్య రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని అధికారులకు సూచిస్తూ ప్రతి కౌన్సిలర్‌కు ఉన్న ప్రత్యేక విధులతో తమ వార్డులో అభివృద్ధి కొరకు నిధులను పొందే హక్కు ఉందని కౌన్సిలర్‌కి సూచన చేశారు. ఈసమావేశంలలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మెన్‌డోలి రవీందర్ ,కౌన్సిలర్లు మాధవిగోపాల్‌గౌడ్, చంద్రకళ రాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీను, సోమ్లానాయక్, అనిత శ్రీనివాన్ గౌడ్, హేమదేవేందర్ ముదిరాజ్, జయ౦మ్మ, వ రాదారంనర్సింలుగౌడ్, ప్రసన్నయాదయ్య, కరుణశ్రీ సుదర్శన్‌గౌడ్, పురపాలక సంఘం అధికారులు ఉన్నారు.

## వీడిన హత్య కేసు మిస్టరీ

**మీడియా సమావేశంలో ఇంచార్జి డిసిపి సీహెచ్ శ్రీనివాస్ వెల్లడి**

**సుపారి హత్య కేసులో ఒకరు అరెస్టు.. ఒక కారు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**షాద్‌నగర్, ప్రభాతవార్త,ఏప్రిల్19 :** షాద్‌నగర్‌లో లెవల్‌విన్నర్ క్యాసినో ఆన్‌లైన్ బెట్టింగ్ నేపథ్యంలో ఓ వ్యక్తిని సుపారి ఇచ్చి మరీ దారుణంగా పొడిచి హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తి చేతిపై జై బాలయ్య అనే పచ్చబొట్టు తప్పఇతర వివరాలు కనిపించలేదు. ఈకేసును సవాలుగా స్వీకరించిన షాద్‌నగర్‌పోలీసులుఅనతికాలంలోనే కేసుమిస్టరీని ఛేదించి ఫలితం రాబట్టారు. ఈసుపారి హత్యకేసులో ఒకవ్యక్తిని అరెస్టు చేసి ఒక కారు, మూడు సెల్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం శంషాబాద్ ఇంచార్జి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్యకేసు వివరాలను వెల్లడించారు. లెవల్ విన్నర్ ఆన్‌లైన్ బెట్టింగ్ నేపథ్యంలోఏప్రిల్12వ తేదీన లింగారెడ్డిగూడెం శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో ఎన్‌హెచ్ 44వ రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో గుర్తు తెలియని దాదాపు 30 సంవత్సరాల యువకుడు హత్యకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తి గొంతు కోసి కడుపులో కత్తిపోట్లతో దారుణంగా పొడిచి చంపారు. అతడి చేతిపై జై బాలయ్య అనే పచ్చబొట్టు ఉండడంతో కేసులో ప్రధానంగా సంచలనం రేకెత్తించింది. క్రైమ్ నెంబర్.395/2025 అండర్ సెక్షన్ 103 బిఎన్ఎస్ ప్రకారం పట్టణ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు నమోదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తి కాబట్టి పంచాయతీ కార్యదర్శి బుద్ద ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేపథ్యంలో కిలాయి సాయి రాహుల్ (23) హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు పరిధిలోని చిన్నదేవులపురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ అదే గ్రామానికి చెందిన అతడి స్నేహితుడు శాఖమూరి వెంకటేష్ ప్రధాన సూత్రధారి అని పేర్కొన్నారు. విన్నర్ ఆన్‌లైన్ క్యాసినో అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ఆటను సాయి రాహుల్‌కు చూపించి ఆడమని ప్రోత్సహించాడని, రూ.15 లక్షల వరకు సాయి రాహుల్ బెట్టింగ్‌లో కోల్పోయాడని పోలీసులు వెల్లడించారు. అయితే వెంకటేష్ తన వద్ద ఉన్న రూ.3లక్షలతో మళ్లీ ఆడగా ఓడిపోయాడని తెలిపారు. సదరు డబ్బుల విషయంలో వెంకటేష్, సాయి రాహుల్ మధ్య ఘర్షణ జరిగిందని, మృతుడు ఆ డబ్బుల విషయమై ఇవ్వనని తేల్చి చెప్పగా సూరారంలో ఉండే అతని స్నేహితుడైన కారు డ్రైవర్ సహాయంతో సాయి రాహుల్‌ను చంపేందుకు కుత్బుల్లాపూర్‌లో కత్తులు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. ఏప్రిల్ 12వ తేదీన




కేసు వివరాలు వెల్లడిస్తున్న ఇంచార్జి డిడీసిపి సిహెచ్ శ్రీనివాస్

రాత్రి పదిన్నర గంటల సమయంలో సాయి రాహుల్‌ను లింగారెడ్డిగూడెంలోని నిర్మానుష్య ప్రదేశానికి పిలిపించి అందరూ కలిసి మద్యం సేవించి సాయి రాహుల్‌ను కత్తితో మెడపై కోసి కడుపులో, ఛాతిలో పొడిచి దారుణంగా హత్య చేసి శవాన్ని అక్కడే పడేసి వెళ్లిపోయారని పోలీసులు తెలిపారు. అద్దెకు తీసుకువచ్చిన కారు, ఇతర బైకులపై అందరు ఎక్కడికి వారు అక్కడి వెళ్లిపోయారని, నేరస్తులు బహదూర్‌పల్లి గండి మైసమ్మ వద్ద ఉన్న సదరు వ్యక్తి వద్ద రాత్రికి ఆశ్రయం పొంది అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. ఇందులో రూ.50 వేల చొప్పున ఇద్దరికీ ఇచ్చిన ఆ తర్వాత రెండు లక్షల రూపాయలు ఇస్తానని వెంకటేష్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా నేరస్తులకు 15వేల రూపాయలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

కేసులో పురోగతిసు ఛేదించిన విధానాన్ని ఇంచార్జి డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శరత్, తదితర సిబ్బంది కేసును పరిశోధించి ఫలితం సాధించినట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ కె.రామ్ కుమార్, ఇంచార్జి ఏసీపీ హుస్సేన్ నాయుడు, టెక్నికల్ సీఐ సంజయ్ కుమార్, ఎస్వోటీ తదితర విభాగాల అధికారుల బృందం కేసు పురోగతికి సహకరించినట్లు తెలిపారు. వీరికి తగిన రివార్డులను పై అధికారులతో ఇప్పించనున్నట్లు తెలిపారు.

### పాఠశాలలను పరిశీలించిన మండలాధికారులు




**బొంరాస్‌పేట్,ఏప్రిల్19, ప్రభాతవార్త:**మండలం లోని పాఠశాలల ౦ శనివారం మండలాధికారులు పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశాల మేరకు మండల విద్యాధి కారి హరిలాల్, పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్ రెడ్డి లు మండల పరిధిలోని దుప్చర్ల, జానకం పల్లి, నాందార్ పూర్, బాపల్లి, రాం నాయక్ తాండ పాఠశాలల ౦ వారు పరిశీలించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశా నుసారం రా నున్న వర్షా కాలంలో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు జాగ్రత్తగా మండల పరిధిలో మరమ్మత్తు ప నులు అవసర మైన అన్ని పాఠశాలలకు మరమ్మత్తు ప ఎలు చేపట్ట నున్నట్టు ఆయన తెలిపారు.ఇందుకు గా ను ఎంపిడిఓ, ఎంఇఓ మరియు ఆయా పాఠశాలల హెచ్ఎం లతో కూడిన త్రిసభ్య కమిటీ తో కల్సి పీఆర్ ఏఈ నివేదిక రూపొందించనున్నట్టు ఆయన తెలిపారు.త్రిసభ్య కమిటితో కలిసి రూపొందించిన నివేదిక ౦ పీఆర్ ఏఈజిల్లా కలెక్టర్‌కు సమర్పించన అనంతరం మరమ్మత్తు ప నుల ౦ వేసవి సెలవుల్లో చేపట్ట నున్నట్టు ఎంఇఓ తెలిపారు.

### పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం

**నందిగామ,ఏప్రిల్19, ప్రభాతవార్త** :మారుతున్న సమాజంలో పౌష్టికాహారం తోటే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని పలువురు ఐ సి డి ఎస్ అధికారులు వెల్లడించారు. శనివారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ వారోత్సవాల్లో పాల్గొన్న షాద్నగర్ ఐసిడిఎస్ అధికారులు మాట్లాడారు. ఇప్పుడే పుట్టిన పసిపాప నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం అని అన్నారు. ఈ సందర్భంగాగర్భిణీ మహిళలకుతగినసూచనలు సలహాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పళ్ళు,కూరగాయలు, ఆకుకూరలు తదితర పౌష్టిక ఆహారపోషణ విలువలపై,చిరుధాన్యాలవంటివాటిపై మహిళలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ మహిళలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక

**జిల్లేడుచౌదరిగూడ,ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** బిసి సేనా మహిళ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లెడు గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా కావలి సంధ్య, ఉపాధ్యక్షురాలుగా భాగ్య, ప్రధాన కార్యదర్శిగా శశికళతో పాటు మరో పది మందిని కార్యవరక్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు బిసి సేనా మహిళ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసి సేనా మహిళ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీను. మేకల వెంకటేష్, శశిధర్, ఎల్లేశ్వర్, దేవేందర్, అంజిలయ్య,అనిల్‌కుమార్,మల్లెష్; యాదగిరి, జయశ్రీకాంత్ పాల్గొన్నారు.

### వడగళ్ల వానకు వరిపంటకు నష్టం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 19 :** ఇటీవల కురిసిన భారీ వడగళ్ల వర్షాలకు బూర్గుల గ్రామంలో అనేక మంది రైతుల వరిపంటకు నష్టం వాటిల్లిందని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ మీడియాకు తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల క్లస్టర్ పరిధిలో భారీ వర్షం కారణంగా పంట నష్టం జరిగి 14 మంది రైతుల వరి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఈ పంటలను స్వయంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం విస్తీర్ణం 16.20 ఎకరాల వరిపంట దెబ్బతిన్నట్లు నిశాంత్ కుమార్ తెలిపారు. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

### 99వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తమ భూములు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కొండకల్ తండావాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారంతో99వ రోజుకు చేరుకున్నాయి. నిరుపేదలకు అండగా ఉండాల్సిన అధికారులు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ తమ భూములను కట్టబెట్టారని, న్యాయంచేసేవరకుపోరాటంకొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి తమ భూములు తిరిగి ఇప్పించాలన్నారు. గత మూడు నెలలుగా ఎండ వాన చలిని లెక్కలు చేయకుండా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

### కుటుంబానికి ఆర్థికసాయం

**మాడ్గుల,ఏప్రిల్19,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ పంచాయతికి చెందిన ఏర్పుల రాములమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మరణించారు. గ్రామ యువకుల ద్వార విషయం తెలుసుకున్న గ్రామమాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుతోట నరసింహ గుప్తా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 వేలరూపాయల ఆర్థిక సాహయం అందజేశారు .అదేవిధంగా బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్ 25కేజిల బియ్యం కుటుంబ సభ్యులులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు ఆదిమల్ల గిరి, ఏర్పుల రామకృష్ణ, ఏర్పుల సైదులు, కొండయ్య, ఏర్పుల తిరుపతి, శేఖర్,రవి, నాగేష్. పాల్గొన్నారు.

### పాల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు

**యాచారం, ఏప్రిల్19, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని రైతు వేదికభవనంలోసేవా స్ఫూర్తి ఫౌండేషన్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో యాచారం మాడుగుల, మంచాల మండలాల పాడి రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు ఆవశ్యకత, అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతు.. పాల రైతులు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల పొందే ప్రయోజనాలు తెలియజేశారు, సంఘం లో రైతులు వాటాధనం చెల్లించి సభ్యులుగా చేరడం వల్ల, రైతుల సంఘటిత శక్తి పెరుగుతుందని అన్నారు..ప్రభుత్వంనుండి వచ్చే వివిధ రకాల పథకాలను సులువుగా పొంది సంఘ సభ్యులు లబ్ది పొందవచ్చునీ గ్రామ స్థాయిలో వ్యవసాయానికి, వ్యవసాయేతర పరిశ్రమలకు సామాజిక సాధికారతకు వివిధరకాల శిక్షణలను పొందడం వలన జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చునీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రఘునాథ్, విస్తరణ అధికారి వసంత,రాధ,యాచారం,మంచాల, మాడుగుల ఆదర్శ రైతులు ప్రతాపరెడ్డి, చంద్రయ్య,నత్తయ్య,నర్సింహ,చెన్నయ్య,శ్రీలత,రాములు,భాషా, అలెగ్జాండర్, నరసింహ, మధుకర్, రైతులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**మేడ్చల్,ఏప్రిల్19.ప్రభాతవార్త :** గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహన్ని లభ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ చెక్‌పోస్టు నుండి కిష్టాపూర్ వెళ్లే రోడ్డులో గల ఈ కామ్ కంపనీ పక్కన గల కల్వర్టులో ఓమహిళ మృతదేహంపడిఉన్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతి చెంది ఉన్న మహిళమృతదేహం ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని మహిళా మృతదేహంగా నిర్ధారించారు.సుమారు30నుండి 35 సంవత్సరాల వయస్సుగల ఆమె గ్రీన్‌కలర్‌ఎల్లోఅండ్‌రెడ్ డాట్స్ డిజైన్ చీర, బ్లౌజ్ ధరించి ఉన్నది.కాగా మృతదేహన్ని మార్చురీకి తరలించి ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### గుండెపోటుతో ఉపాధి కూలి మృతి

**భాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**పెద్దేముల్,ఏప్రిల్19,ప్రభాతవార్త:** గుండెపోటుతోఉపాధికూలీ మృతిచెందిన సంఘటనపెద్దేముల్ మండలంలోని దుగ్గాపూర్‌లో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఉపాధి కూలీలో భాగంగా పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామానికి చెందిన వడ్డే అమృతయ్య (59) అదే గ్రామానికి చెందిన వడ్డే అంజిలమ్మకు చెందిన పొలములో ల్యాండ్ లేవలింగ్ పనుల కోసం వెళ్ళాడు. అయితే కొంత సేపు పనులు చేసిన అమృతయ్యకు చాతిలోనొప్పి రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు తోటి కూలీలు అతడిని తాండూరు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు మృతిచెండాడు. ఆయనకు ఇద్దరు భార్యలు,ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తేలు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతు తమ కుటుంబాన్నిప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.